

# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

ఆదివారం | 23 | జూలై | 2023 | పేజీలు : 8




# చినుకు పడితే చిత్తడే...



మందమర్రి, జులై 22 (మనం న్యూస్): వర్షాకాలం వచ్చిందంటే అన్నదాతల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిస్తుంటాయి.. కానీ మందమర్రి ప్రజలకు మాత్రం చిన్న వర్షం పడిందంటే నరకం కనిపిస్తుంటోంది.. చిన్న చినుకు రాలినా ఇక్కడి రోడ్లన్నీ గుంతలమయమై చిత్తడిగా మారిపోతున్నాయి. ఈ రోడ్డు వెంట వాహనాల రాకపోకల మాటలా ఉంచి, కనీసం నడకకు వీలు కానీ రీతిలో బురద మయంగా మారిపోతోంది. మందమర్రి పాత బస్టాండ్ రాష్ట్రీయ రహదారి నుండి మార్కెట్ కు వెళ్లే రామన్ కాలనీ ప్రాంతంలో గత కొన్ని నెలలుగా నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నారు. దాని వల్ల పక్కనే సదర్ రోడ్డు మార్గాన వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. ఈ రోడ్డు చినుకు పడితే చిత్తడిగా వాన పడితే పడితే మత్తడిగా మారి గుంతలు పడి వాహనదారులకు నరక ప్రయాణంగా మారింది గత కొన్ని నెలలుగా అధికారులు పట్టించుకోకపోవడం రోడ్డు పనులు వేగవంతంగా జరగకపోవడం వల్ల ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గుంతల మయమైన రోడ్డుపై ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. గత నాలుగు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాల వల్ల రోడ్డు మరమ్మతులు చేయించవలసిన రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కాలనీ వాసుల ఇండ్లలోకి మురుగు నీరు చేరి తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. నిత్యం వందలాది వాహనాలు వెళ్లే రహదారిని సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని నూతన రోడ్డు నిర్మాణం చేయించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# వరద పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ హేమంత్ సహదేవరావు



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జులై 22 (మనం న్యూస్): గత మూడు రోజులుగా జిల్లాలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడుతున్న వరద పరిస్థితులపై ప్రజలు అ ప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాబోవు రెండు రోజులు కూడా వర్ష సూచన ఉండటంతో వరద ప్రభావిత ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, జిల్లా అధికార యం త్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయం చేసేం దుకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

వరద పరిస్థితులపై ప్రజ ల సౌక ర్యార్థం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూ మ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏ విధమైన సహాయం కోసమైనా ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్లు 94905 34721, 96403 78917లో సంప్రదించాలని, అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, 24 గంటు కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

### బండి సంజయ్ చేతుల మీదుగా

# చిన్నారికి నామకరణం

## బండి వీరాభిమానికి తీరిన కల



కరీంనగర్, జులై 22 (మనం న్యూస్): కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ వీరాభిమాని రాజశేఖర్ స్రవంతి దంపతుల కుమారునికి శనివారం నామకరణం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానారావుపేటకు చెందిన రాజశేఖర్ బండి సంజయ్ వీరాభిమాని. ఇతని కుమారునికి సంజయ్‌తో నామ కరణం చేయించేందుకు శనివారం కరీంనగర్‌లోని సంజయ్ నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ సదరు చిన్నారికి దేవాన్ష్‌గా నామకరణం చేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ తాము బండి సంజయ్ వీరాభిమానులమని, పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. తమ బాబుకు సంజయన్న చేతుల మీదుగా నామకరణం చేయాలని ఎన్నో నెలలుగా ఎదురు చూస్తున్నట్లు, ఆ అవకాశం ఇప్పుడు రావడంతో మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

# ఓటింగ్ యంత్రాలపై ప్రజలకు అవగాహన

## కలెక్టర్ యాస్మిన్ బాషా



కోరుట్ల, జులై 22 (మనం న్యూస్): ఓటరు జాబితా సిద్ధం చేయడం, ఎల క్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని జిల్లా ఎన్ని కల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయాలలో ఈవిఎం యంత్రాల వినియోగం పై అవగాహన కార్యక్ర మాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తప్పులు లేని ఓటరు జాబితా తయా రు చేస్తున్నామని, 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరి పేరు ఓటరుగా నమోదు చేయడం, మార్పులు, చేర్పులు, డివ్యాంగుల కు ఓటు హక్కు కల్పించడం కోసం జాబితాలో నమోదు చేయడంతో పాటు ఫ్లాగ్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. కొత్తగా యాప్ ద్వారా ఓటరుగా నమోదు చేయ డం జరుగుతున్నదని, మరణించిన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగిం చడం జరుచున్నదని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు యాప్ పై శిక్షణ ఇ వ్వడం జరిగిందని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రజలకు, ము ఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి అవ గాహన, అపోహల నివృత్తికి ప్రయోగా త్మక ప్రదర్శనలు ప్రత్యేక వాహనాల ద్వారా కల్పిస్తున్నామని తెలిపారు. ఆర్డీఓ ఎస్. రాజేశ్వర్, సీనియర్ సిటిజన్స్, రెవెన్యూ సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మర్వాడీ మందిర్‌ను సందర్శించిన బండి సంజయ్



కరీంనగర్, జులై 22 (మనం న్యూస్): కరీంనగర్ ఎంపి బండి సంజయ్ స్థానిక సిక్కువాడలోని మార్వాడీ మందిర్ ను శనివారం దర్శించుకున్నారు. స్థానిక బిజెపి నేత లడ్డూ ముందాట విజ్ఞప్తి మేరకు ఆలయాన్ని దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, పూజారుల ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్, నాయకులు డాక్టర్ పుల్లెల పవన్ కుమార్, కటకం లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో మహిళలకు రక్షణ కరవు

## భీం ఆర్మీ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్

సిరిసిల్ల అర్బన్, జులై 22 (మనం న్యూస్)ః బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని, బిజెపిని ఓడిస్తే తప్పా దేశాన్ని రక్షించుకోలేమని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం సిరిసిల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై లైంగిక దాడికి పాల్పడనాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటన జరిగి రెండు నెలలు కావస్తున్న దోషులను కఠినంగా శిక్షించకుండా ఆ రాష్ట్రంలో చెలరేగుతున్న హింసను నివారించకుండా శాంతియుత సాధారణ పరిస్థితులు నెలకొల్పకుండా నిర్లక్ష్యంగా వివరిస్తున్న బిజెపి సర్కారుని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. హింసాకాండకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో, మణిపూర్‌లో పరిస్థితిని అదుపు చేయడంలో డబుల్ ఇంజన్ల బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ప్రభుత్వాన్ని తక్షణమే భర్త రఫ్ చేయాలని, దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన రేకెత్తించిన కిరాతక నాగరికత చర్యను బిజెపి ప్రధానమంత్రి మోడీ హోం మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని మణిపూర్ రాష్ట్రంలో శాంతి భద్రతలను



నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు మధు, అజయ్, రాకేష్, రంజిత్, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియ భారత జననీ పుస్తకాన్ని ఆవిష్కరించిన బండి సంజయ్



కరీంనగర్, జులై 22 (మనం న్యూస్)ః ఔత్సాహిక రచయిత, యువకుడు రోహిత్ సాయి రచించిన ''ప్రియ భారత జననీ'' పుస్తకాన్ని బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ శనివారం కరీంనగర్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. యుక్తవయసులో మంచి పుస్తకాన్ని రచించిన సాయి రోహిత్ ను బండి సంజయ్ అభినందించి, శాలువా కప్పి సన్మానించారు. అదే విధంగా ప్రముఖ రచయిత విజయ ప్రసాద్ నలుమాసు రచించిన ''విజయలక్ష్మీ శతకాన్ని సైతం బండి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా రోహిత్ సాయి మాట్లాడుతూ దేశభక్తి, భారత సైన్యం గురించి తాను రచించిన పుస్తకాన్ని బండి సంజయ్ చేతుల మీదుగానే ఆవిష్కరింపజేయాలని గత 3 నెలలుగా ప్రయత్నిస్తున్నానని, ఈరోజు ఆ కల నెరవేరడం ఆనందంగా ఉందన్నారు.

## బిసి హాస్టళ్లను పరిశీలించిన బిసి విద్యార్థి సంఘం నాయకులు



సిరిసిల్ల, జులై 22 (మనం న్యూస్)ః జిల్లా కేంద్రంలోని బిసి హాస్టళ్లను బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వెంటనే మెస్ చార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతోన్న బిసి, ఎస్టీ, మైనార్టీ హాస్టల్లకు రాష్ట్ర ప్రభుత్వం పక్కా భవనాలుగా నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించాలంటే వెంటనే మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు రుద్రవేణి సుజిత్ కుమార్, నాయకులు నవీన్, రాము, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు




శంకరపట్నం, జులై 22 (మనం న్యూస్)ః బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంట మహిపాల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ సభ్యులు లింగపల్లి శ్రీనివాస్ రెడ్డి, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ కళ



రాజన్న సిరిసిల్ల, జులై 22 (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని, కొచ్చేరువు, ప్రధాన కాలువలు, శ్రీనగర్ కాలనీ, బైపాస్ రోడ్ సమీప ముంపు ప్రాంతాలు, తుమ్మల చెరువు ప్రాంతాలను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె కొచ్చెరువు లోకి వచ్చే వరద నీటి ప్రవాహాన్ని, నీటిమట్టం పరిమాణాన్ని, లోతట్టు ప్రాంతాలలోకి ప్రవహించే వరదనీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అలాగే తుమ్మలచెరువు నీటిమట్టాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గత ఐదు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పట్టణంలోని ప్రధాన కాలువల వెంట ప్రవహించే వరద నీటి ప్రవాహానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా కాలువల్లోని సిల్టును తొలగించి ముందస్తు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. నాళాల వెంట ప్రమాదకరమైన చోట ప్రజలకు తెలిసేలా ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేశామని, ఆయా ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలెవరు భయాందోళనకు గురి కావద్దని, వరద నీటిలో ప్రధాన మురికి కాలువల వెంట వెళ్లకూడదని, దెబ్బతిన్న ఇళ్లలో పాడుబడిన గోడల పక్కన ఉండరాదని సూచించారు. స్థానికంగా ఉండే కమ్యూనిటీ హాల్ లను అత్యవసర పరిస్థితిలో ప్రజలు వినియోగించుకోవచ్చన్నారు. వర్షాల వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు చుట్టుపక్కల వారు తగిన సహాయ, సహకారాలు అందించి మానవత్వాన్ని చాటుకోవాలని ఆమె సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకునేలా ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు రాపల్లి దినేష్, అడగట్ల మాధవి మురళి, డిఈ ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, ఇరిగేషన్, మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి విజయ్‌కుమార్



వెల్గటూర్, జులై 22 (మనం న్యూస్): పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బీఎస్పీ నియోజక వర్గ ఇంఛార్జి నక్క విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో గత 17 రోజులుగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా వంటా వార్పు కార్యక్రమంలో పాల్గొని వారి సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, బడుగు వర్గాలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కార్మిక నేతగా పనిచేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. రాబోయేది బీఎస్పీ ప్రభుత్వమేనని కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల అధ్యక్షులు బచ్చల స్వామి, బుగ్గారం, గొల్లపల్లి మండలాల అధ్యక్షులు గజ్జెల స్వామి, కల్లెపెల్లి తిరుపతి, ఉపాధ్యక్షుడు నక్క రాజేందర్ నాయకులు దబ్బేట సురేష్, దూడ గణేష్, సోషల్ మీడియా కో-కన్వీనర్ బచ్చల అంజి పాల్గొన్నారు.

## పిఆర్టీయు సభ్య నమోదు కార్యక్రమం



జగిత్యాల ప్రతినిధి, జులై 21 (మనం న్యూస్): పిఆర్టీయు జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2023 సంవత్సరానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, బోయినపల్లి ఆనందరావులు శనివారం జగిత్యాల అర్బన్ మండలంలోని, ధరూర్ క్యాంప్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న ఐ.ఆర్ తో కూడిన పిఆర్సిని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఈ నెల చివరి వరకు పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులకు రాష్ట్ర ప్రభుత్వం మోక్షం కల్పిస్తుందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా మొదటి ఉపాధ్యాయ సంక్షేమ సభ్యత్వం క్రియాశీల సభ్యత్వాన్ని ధరూర్ క్యాంప్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడాల లక్ష్మీనారాయణకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వూటూరి మహేష్ , జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులు అబ్దుల్ బాసిత్, పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్, పవన్, పిప్పరి శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్పీ సురేష్ కుమార్



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జులై 22 (మనం న్యూస్): నిరంతరంగా కురుస్తోన్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కె.సురేష్‌కుమార్ తెలిపారు. నిరంతరం కురుస్తున్న వర్షాల దృష్ట్యా వైర్‌లెస్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేసి, పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముసురు వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పాత ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న నివాసాల్లో ఉండే వారు కూడా అప్రమత్తంగా ఉండాలని, జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో నిరంతరాయంగా కురుస్తున్న ముసురు వర్షాల వల్ల ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది తగిన ఏర్పాట్లతో చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురుస్తునందు వల్ల ప్రజలు వాగులు పొంగే రహదారుల్లో ప్రయాణాలు మానుకోవాలని , రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రోడ్లపై వెళ్లే ప్రయాణికులు సాహసాలు చేసి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. జిల్లాలో 24 గంటల పాటు పెట్రో కార్స్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తూ ప్రజలను మరింత అప్రమత్తం చేయాలని, ప్రాణహిత నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నది దగ్గరకు ఈతలకు వెళ్ళరాదని, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి వెళ్లరాదని ఎస్పీ సూచించారు. గ్రామాల్లో చెరువులు అలుగుల వద్ద పెద్దలు తమ పిల్లలను నదులలోకి, అలుగుల వద్దకు వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని తెలిపారు. వర్షాల దృష్ట్యా పోలీసు అధికారులు సిబ్బంది తమ వెంట ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు రోప్స్, టార్చ్ లైట్స్, ట్యూబ్స్, లైవ్ జాకెట్స్ వెంట ఉంచుకోవాలని ఎలాంటి ప్రమాదం ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్‌బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వర్షాల వల్ల కలిగే ప్రమాదాల పై ప్రజలను జాగృతం చేయాలని అన్నారు.

జిల్లాలో ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా , రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్,హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సంబంధిత గ్రామాల సర్పంచ్‌లను, ప్రజలను అప్రమత్తం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులతో ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకొని ప్రమాద నివారణ చర్యలను చేపట్టడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు, డయల్ 100 కు సమాచారం అందిస్తే, తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామని ఎస్పీ తెలిపారు.

## మైనార్టీలకు హరీష్‌రావు క్షమాపణ చెప్పాలి

### మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజొద్దీన్



కరీంనగర్, జులై 22 (మనం న్యూస్): మైనార్టీలను ఫకీర్లుగా సంబోధించిన ఆర్థిక మంత్రి హరీష్ రావు తక్షణమే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి.తాజొద్దీన్ డిమాండ్ చేశారు. శనివారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంక్ గా వాడుకుంటోందని, కనీస గౌరవం ఇవ్వడం లేదన్నారు. బిజెపి ప్రవేశపెట్టే బిల్లులన్నిటికి పూర్తి మద్దతు ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీ కి రాబోయే ఎన్నికల్లో మైనారిటీలంత సంఘటితమై బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే మైనారిటీల సంక్షేమం, గౌరవం కాపాడుతుందని తాజొద్దీన్ అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎండి.చాంద్, దన్న సింగ్, లయక్, నిహల్ అహ్మద్, నదీమ్, మహమ్మద్ భారీ, ఎండి.కరీముద్దిన్ సాజిద్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లికి సబ్ కలెక్టర్‌ను నియమించాలి

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఖుతుబొద్దిన్ పాషా




మెట్ పల్లి, జులై 22 (మనం న్యూస్): మెట్ పల్లి డివిజన్ కు పూర్తిస్థాయి సబ్ కలెక్టర్‌ను నియమించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి రెవెన్యూ డివిజన్‌గా ఉన్నప్పటి కి పూర్తి స్థాయి సబ్ కలెక్టర్ లేకపోవడం బాధాకరమన్నారు. పూర్తిస్థాయి సబ్ కలెక్టర్ ను నియమించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో సబ్ కలెక్టర్ లేకపోవడంతో పాలన పరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఎన్నో దరఖాస్తులు పెండింగ్ లో ఉండి ప్రజలు తమకు కావలసిన పనులు చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇంచార్జిగా ఆర్డీవో ఉన్నప్పటికీ ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలు అందలేవన్నారు. సుమారుగా గత 3 సంవత్సరాల నుంచి పట్టించుకునే నాథుడు లేకుండా సబ్ కలెక్టర్ కార్యాలయం తయారయ్యిందని అక్కడకు వెళ్లిన ప్రజలకు కనీసం సమాధానం చెప్పేందుకు కూడా ఎవరూ లేని పరిస్థితి ఎదురవుతోందని తెలిపారు. ఈ కార్యాలయంలో ఐఏఎస్ స్థాయి అధికారి లేకపోవడంతో డివిజన్ లో పరిపాలన పూర్తిగా కుంటుపడిందన్నారు. జిల్లాలో కీలకమైన ఈ రెవెన్యూ డివిజన్ లో సబ్ కలెక్టర్ లేకపోవడంతో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు ఇవ్వడానికి జగిత్యాల జిల్లా కేంద్రం వరకు ప్రజలు వెళ్లాల్సి వస్తుందని వాపోయారు. దీంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక జనం అవస్థలు పడుతున్నారన్నా రని చివరకు సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఫిర్యాదులను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మెట్ పల్లి రెవెన్యూ డివిజన్ కు పూర్తి స్థాయిలో సబ్ కలెక్టర్ ను వెంటనే నియమించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గద్దల భరత్‌రాజ్, కోరే రాజుకుమార్, శిలోక్, తేజ, జగదీష్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



## మానకొండూర్-వేగురుపల్లి రోడ్డును పట్టించుకోరా..?

### బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో

### వరి నాట్లు వేసి నిరసన

మానకొండూర్, జులై 22 (మనం న్యూస్): మానకొండూర్ మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ నుండి వేగురుపల్లి వరకు రోడ్డు నిర్మాణపనుల జాప్యాన్ని నిరసిస్తూ శనివారం బిజెపి మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి రోడ్డుపై ఏర్పడ్డ గుంతల్లో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి మానకొండూర్ నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇన్చార్జి మాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు చిత్తశుద్ధి లేదన్నారు. ఏళ్ల తరబడి మానకొండూర్ నుండి వేగురుపల్లి వరకు రోడ్డు నిర్మాణాలు పనులు చేపట్టకోపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో గుణపాఠం చెప్పాలని అన్నారు. అన్నారం రోడ్డు నిర్మాణ పనులు గత నాలుగేళ్లుగా పూర్తికాకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం లక్షణాచారి, మండల ఉపాధ్యక్షులు వుషకోయిల రమేష్, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు ఆరెల్లి శ్రీహరి, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్, ప్రధాన కార్యదర్శులు ఎదులాపురం ఆశ్వన్ తేజ, పూసల సాయికుమార్,రుద్రోజు గణేష్, తాడూరి కిరణ్ రెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కొండ్ర వరప్రసాద్, మడ్డి రాకేష్, నాయకులు: దండు కొమురయ్య, మందాడి జగ్గారెడ్డి, కంతాల రాజిరెడ్డి, నూనె కొండాల్ రెడ్డి, కాల్వ సాయి, రేణిగుంట సాగర్, సంపత్ పాల్గొన్నారు.

## ఘనంగా వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు



కరీంనగర్ కలెక్టరేట్, జులై 22 (మనం న్యూస్): రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం కరీంనగర్ ప్రెస్ భవన్‌లో ఓసి సామాజిక సంఘాల సమాఖ్య, రైతు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓసి జెఎసి జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు, జాతీయ సలహాదారు పెండ్యాల కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఆయా సంఘాల నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓసి జెఎసి నాయకులు చెన్నమనేని పురుషోత్తమరావు, డాక్టర్ శ్రీరాంభట్ల దీపక్ బాబు, బీరెడ్డి కరుణాకర్ రెడ్డి, అందెం రమణారెడ్డి, కనపర్తి లింగారావు, తాటిపల్లి రాజన్న, తిరుపతి రెడ్డి, జున్నుతుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్, జులై 22 (మనం న్యూస్): రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్‌లో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్ అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు కొత్త తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు రంగు రవి,రాజ్ రెడ్డి, తిరుపతి, జలపతి, నూనె సురేష్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, వంగాల శ్రీనివాస్ రెడ్డి తో పాటు కో-ఆప్షన్ సభ్యులు, పార్టీనాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# పోరాడి జైలుకైనా వెళ్లు....చావు పరిష్కారం కాదు

- కుటుంబ సభ్యులకు కన్నీళ్లు మిగిల్చొద్దు
- ఖమ్మం బాధితుడు గజ్జెల శ్రీనివాస్‌ను పరామర్శించిన బండి సంజయ్
- అన్ని విధాలా అండగా ఉంటానని హామీ



కరీంనగర్, జులై 22 (మనం న్యూస్): శ్రీనివాస్.. పార్టీ కోసం, ప్రజా సమస్యల కోసం పోరాడు.. అవసరమైతే అరెస్టై జైలుకైనా వెళ్లు... కానీ పిరికివాడిలా ఆత్మహత్య చేసుకోవద్దు... కుటుంబ సభ్యులను అనాథ చేయొద్దు. వాళ్లకు కన్నీళ్లు మిగిల్చవద్దు'' అంటూ బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ హితవు పలికారు. బండి సంజయ్‌ని పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించడాన్ని జీర్ణించుకోలేని ఖమ్మం అర్బన్ టౌన్ బిజెపి ప్రెసిడెంట్ గజ్జెల శ్రీనివాస్ ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసుకుని ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే. ఆసుపత్రి నుండి పూర్తిగా కోలుకున్న శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్ లోని ఎంపి కార్యాలయానికి వచ్చి తనను కలిసిన సమయంలో బండి సంజయ్ పై విధంగా వ్యాఖ్యానించారు. తొలుత శ్రీనివాస్ ను చూడగానే ఆత్మహత్య యత్నానికి ఎందుకు యత్నించావని బండి సంజయ్ అడగడంతో ''అన్నా... మిమ్ముల్ని అధ్యక్ష పదవి నుండి తప్పించినట్లు వార్తలు చూసి తట్టుకోలేకపోయా. పార్టీ కోసం మీరెంతో కష్టపడ్డారు. ఖమ్మంసహా రాష్ట్రమంతా పార్టీని ఇంటింటికీ తీసుకెళ్లారు. మీకే ఇట్లయ్యే సరికి కుమిలిపోయాను. ఆ టైంలో ఏం చేయాలో తెలియక ఆత్మహత్య చేసుకోబోయిన''అని వాపోయారు. తాను ఎన్నో మాట్లాడాలని ఇక్కడికి వచ్చానని.. మిమ్ముల్ని చూశాక నోట మాట రావడం లేదంటూ భావోద్వేగానికి గురయ్యాడు. వెంటనే శ్రీనివాస్ ను దగ్గరకు తీసుకుని ఓదార్చిన బండా సంజయ్ ఇకపై అలాంటి పిరికి పనులు చేయొద్దని, వీరుడిలా పోరాడాలని సూచించారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

పార్టీలో మార్పులు చేర్పులు సహజమేనని, క్రమశిక్షన కలిగిన కార్యకర్తగా పార్టీ బలోపేతానికి పనిచేయాలే తప్ప బాధపడాల్సిన అవసరం లేదన్నారు. అదే సమయంలో శ్రీనివాస్ భార్యా పిల్లల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పెద్ద కుమార్తె అమూల్య మాట్లాడుతూ తాను ఇంటర్మీడియట్ చదువుతున్నానని, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావడమే లక్ష్యమని.. అయితే ఉన్నత చదువులకు స్తోమత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బండి స్పందిస్తూ...''నువ్వేమీ బాధపడకు. నీ లక్ష్య సాధనకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తా. బాగా చదువుకో''అంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులతోపాటు ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్ తోపాటు శ్యాంరాథోడ్, చావా రవికిరణ్, పి.వెంకట్, మోటుకూరి శ్రీనివాసరావు, ఢీకొండ శ్యాం తదితరులు బండి సంజయ్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## ఎఆర్ ఇన్స్‌పెక్టర్‌ను అభినందించిన ఎస్పీ



జగిత్యాల ప్రతినిధి, జులై 22 (మనం న్యూస్): జూన్ 14 నుండి 21వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగిన 9వ తెలంగాణా స్టేట్ షూటింగ్ కాంపిటీషన్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ షూటింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన రిజర్వు ఇన్స్‌పెక్టర్ సైదులును శనివారం జిల్లా ఎస్పీ భాస్కర్ అభినందించారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో జరిగిన ఒక కార్యక్రమంలో సైదులును సన్మానించారు.

## బిజిగిర్ షరీఫ్ దర్గాలో వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు



జమ్మికుంట, జులై 22 (మనం న్యూస్): జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జమ్మికుంట జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరాం శ్యామ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మాదిరెడ్డి వెంకటరెడ్డి ,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మమతా మోహన్, బిజిగిరి షరీఫ్ సర్పంచ్ రాచపల్లి సదయ్య , ఎంపీటీసీ రాచపల్లి రాజయ్య, పాపక్కపల్లి సర్పంచ్ మహేందర్ ,అంకుశపూర్ సర్పంచ్ రాజిరెడ్డి సైదాబాద్ సర్పంచ్ శైలజరాజారాం ,కోరపల్లి సర్పంచ్ రమా రాజయ్య, టిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ అశ్వక్ మత పెద్దలు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని కలిసిన బిజెపి మండల నాయకులు



మానకొండూర్, జులై 22 (మనం న్యూస్): బిజెపి మండల నాయకులు శనివారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను శనివారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ సంజయ్‌ని శాలువాతో సత్కరించారు. అనంతరం మండలంలో నెలకొన్న పలు సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి, గంగిపల్లి ఎంపిటిసి సభ్యులు రంగు భాస్కరాచారి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, దూలం కిరణ్ గౌడ్, మియాపురం లక్ష్మాచారి, వంగల ఆంజనేయులు, వుషకొయిల రమేష్, ఎదులాపురం అశ్వన్ తేజ, పూసాల సాయికుమార్, రుద్రోజు గణేష్, తాడూరి కిరణ్ రెడ్డి, కొంద్ర వరప్రసాద్, మడ్డి రాకేష్, కాల్వ సాయి, రేణిగుంట సాగర్ పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయించాలని ఎమ్మెల్యేకు వినతి



మెట్ పల్లి, జులై 22 (మనం న్యూస్): గ్రూప్ 2 పరీక్ష తేదీలను మార్చి గురుకుల, జెఎల్ పరీక్షలు ముగిసిన తర్వాత నిర్వహింపజేసేలా కృషి చేయాలని కోరుతూ శనివారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిరుద్యోగ యువత వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత ఆదరణ పోటీ ఉన్న పరీక్ష గ్రూప్ 2 మాత్రమే అని, అలాంటి పరీక్షకు ముందు, తర్వాత అనేక ఇతర పరీక్షలు ఉండడం వలన అభ్యర్థులకు ఆందోళన కలిగిస్తోందన్నారు. మూడు ప్రధాన పరీక్షలు అయిన గురుకుల టీచర్, గ్రూప్ 2, జెఎల్ పరీక్షల మధ్య కాలవ్యవధి అతి తక్కువగా ఉండడం వల్ల అయోమయానికి గురవుతున్నామన్నారు. గురుకుల టీచర్, జెఎల్ పరీక్షలు నిర్వహణ పూర్తి అయిన తర్వాత గ్రూప్ 2 పరీక్ష లు నిర్వహించాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి ప్రవీణ్ కుమార్, రాచమల్ల మహేష్ శంకర్, నరేష్,అనిల్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయంలో ఘనంగా వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు

కరీంనగర్, జులై 22 (మనం న్యూస్): స్థానిక జిల్లా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను శనివరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ , మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో విద్యార్థులకు నూతన భవన సదుపాయం స్మార్ట్ సిటీ లో భాగంగా అందిద్దామన్న ఆలోచన చేసి న గొప్ప వ్యక్తి వినోద్ కుమార్ అని పేర్కొంటూ ఆయన భారీ ఫ్లెక్సీ కి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రంథాలయంలోని విద్యార్థులకు గ్రూప్-2 మెటీరియల్ ను అందించారు. తర్వాత విద్యార్థులందరికీ అన్నదానం నిర్వహించి వారితో పాటు అతిథులు అందరూ కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు తోట రాములు, బిఆర్ఎస్ యూత్ నగర అధ్యక్షులు కులదీప్ వర్మ, నాయకులు పటేల్ శ్రావణ్ రెడ్డి, నరేష్ రెడ్డి, మల్లెంకి శ్రీనివాస్, ఆరే రవి గౌడ్, జక్కుల అఖిల్ గౌడ్, బట్టు వరప్రసాద్, వరుణ్ రావు, బొంకురి మోహన్, మాడిశెట్టి అజయ్, సాయికృష్ణ యాదవ్, వినోద్, ప్రశాంత్, సతీష్, మధు, మైకేల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు



ఇల్లందకుంట, జులై 22 (మనం న్యూస్): రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పర్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట శ్రీరామ సాయి వృద్ధాశ్రమంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, బిఆర్ఎస్ నాయకులు దేశిని కోటి, భోగంపాడు గ్రామ సర్పంచ్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గాజుల భాస్కర్, భోగం వెంకటేష్, పర్లపల్లి అశోక్, వేల్పుల శ్రీకాంత్, కనవేన నాగరాజు, రాచపల్లి నాగేష్, రంజిత్, ప్రశాంత్, సంపత్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితబంధుతో దశ మారింది

## కలెక్టర్లు కర్ణన్, ముజమ్మిల్ ఖాన్

## కాఫీ షాపును ప్రారంభించిన కలెక్టర్లు

గోదావరిఖని, జులై 22 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం కూలీలుగా, కార్మీకులుగా ఉన్న దళితుల దశను మార్చివేసిందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లు అన్నారు. శనివారం హుజురాబాద్ నియోజక వర్గం శాలపల్లి ఇందిరానగర్ కు చెందిన దళితబంధు లబ్దిదారు దార సృజన గోదావరిఖనిలోని మార్కండేయ కాలని,ఎన్టిపిసి బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన మద్రాస్ ప్రీమియం కాఫీ షాపును కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులకు ఆర్ధిక చేయుతనందించి వారిని ఉన్నత పారిశ్రామీక వేత్తలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దళితబందు పథకానికి రూపకల్పన చేశారని అన్నారు.ఈ పథకం ద్వారా గతంలో లబ్దిపోందిన దార సృజన, మొదటగా మద్రాస్ ప్రీమియం కాఫీ షాపును ప్రారంభించారని, షాపుద్వారా అద్భుతంగా లాభాలు రావడంతో మరోషాపును కూడా నెలకోల్పి మరో ఇద్దరికి ఉపాధిని కల్పించారని అభినందించారు. దళితబందు పథకం దళితులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుందనడానికి సృజన చక్కటీ ఉదాహరణగా నిలిచిందని తెలిపారు. యంబిఏ పూర్తిచేసిన సృజన



భర్త శ్రీనివాస్ ప్రైవేట్ పాఠశాలలో టీచర్ గా పనిచేస్తూ చాలిచాలని జీతంతో జీవనాన్ని గడిపేవారని, వారి జీవితాల్లో దళితబందు ఆర్ధిక వెలుగులను సృష్టించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లాకు ఎస్సి కార్పోరేషన్ ఇడి నాగార్జున, నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేట్ రాంబాబు, దార సృజన కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు



ఇల్లందకుంట, జులై 22 (మనం న్యూస్): ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కే క్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఎంపిపి పావని వెంకటేష్, సిరిసేడు సర్పంచ్ రఫీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ పోలీనేని సత్యనారాయణ రావు, భోగంపాడు సర్పంచ్ జిల్లెల తిరుపతి రెడ్డి,మర్రివానిపల్లి సర్పంచ్ కలలా రాజిరెడ్డి, పాతర్లపల్లి సర్పంచ్ రాం మల్లయ్య, ఎంపీటీసీ రేనుకుంట్ల చిన్నారాయుడు, ఎంపీటీసీ ఎక్కటి సంజీవ రెడ్డి , రైతు సమన్వయ సభ్యులు ముస్తఫా ఖాన్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బీనవేని మహిపాల్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## వర్షాలకు తెగిపోయిన రహదారి



రామడుగు, జులై 22 (మనం న్యూస్): నిరాటంకంగా కురుస్తున్న వర్షాలకు రామడుగు మండల కేంద్రం నుండి షానగర్, పందికుంట పల్లి, గ్రామాలకు వెళ్లే రోడ్డు తెగిపోయింది. దీంతో ఈ రోడ్డు గుండా పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు తెగడంతో ద్విచక్ర వాహన లు అక్కడే ఉంచి కాలినడకన రావాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టలని రైతులు వేడుకొంటున్నారు.

## ఘనంగా వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు



చిగురుమామిడి, జులై 22 (మనం న్యూస్): రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు చిగురుమామిడి మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డిలు మండల నాయకులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వినోద్ కుమార్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వినోద్‌కుమార్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సభ్యులు సాంబార్ కొమురయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పెసరు రాజేశం, ఆర్గనైజ్ సెక్రెటరీ చెప్యాల శ్రీనివాస్, మండల ప్రచార కార్యదర్శి న్యాయవాదిబెజ్జంకి రాంబాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జక్కుల రవీందర్, స్థానిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, గాగిరెడ్డిపల్లి సర్పంచ్ సన్నిల వెంకటేశం, భోయిని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు కృష్ణమాచారి, చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులు లక్కవరం శివప్రసాద్, ఎస్కే సిరాజ్, బోయిన రమేష్, రైతు సంఘం నాయకులు కొమ్మెర భూపతిరెడ్డి,, నాయకులు దూలపాడు కృష్ణారెడ్డి, వంతడుపుల దిలీప్ కుమార్, ఆకుల మొగిలి, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు



జమ్మికుంట, జులై 22 (మనం న్యూస్): రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం స్థానిక గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర పర్సన్ దే శిని స్వప్న కోటి , పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు




రామడుగు, జులై 22 (మనం న్యూస్): రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను రామడుగు మండలం వెలిచాల ప్రశాంత్ భవన్‌లో అనాథ పిల్లల మధ్య శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో కేక్ కట్ చేసి అనాథ పిల్లలకు పండ్లు, బియ్యం, కోడి గుడ్లు, చికెన్,నూనె, బ్రెడ్స్, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీర్ల సరోజన ప్రభాకర్ రావు , బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్లు బండపల్లి యాదగిరి, దాసరి రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మర్కొండ కిష్టారెడ్డి, రైతుబంధు జిల్లా సభ్యులు వీర్ల సంజీవరావు, రైతుబంధు మండల కోఆర్డినేటర్ జూపాక కరుణాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ గంట్ల వెంకటరెడ్డి, మాజి సర్పంచ్ వీర్ల రవీందర్ రావు,మార్కెట్ డైరెక్టర్లు శనివారపు అనిల్ కుమార్, మీసా లచ్చయ్య, బత్తిని తిరుపతి,ఎంపీటీసీ వంచ మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ పూదరి వెంకటేష్, నాయకులు కలిగేటి లక్ష్మణ్, తౌటు మురళి, నాగుల రాజశేఖర్, సైండ్ల కరుణాకర్, చాడ శేఖర్ రెడ్డి, చంద్ర రెడ్డి, ఒంటెల వెంకటరమణ రెడ్డి, ఎడవల్లి మల్లేశం, యూత్ మండల అధ్యక్షులు ఆరేపల్లి ప్రశాంత్,లంక మల్లేశం, ఎల్కా పెల్లి లచ్చయ్య, చంటి శ్రీనివాస్,పెరుమండ్ల శ్రీనివాస్, ఎల్లమల్లు నరసింహారాజు, పేగడ శ్రీనివాస్, కొడముంజ లేక రాజు, మీసా వెంకటేష్, పిసరి,అనిల్, దైవాల రమణ,జంగిల్ తిరుపతి, గడ్డల రవీందర్, కళ్లేపల్లిఅనిల్,సిరిపురం సంజీవ్, రేగురి పోశెట్టి, నిశాంత్, సంజీవ్, శేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు నాగి శేఖర్ మద్దతు



రామడుగు, జులై 22 (మనం న్యూస్): మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు సమ్మె నిర్వహిస్తోన్న గ్రామపంచాయతీ కార్మికులకు యువజన కాంగ్రెస్ పార్లమెంటు నియోజకవర్గ మాజీ అధ్యక్షులు నాగి శేఖర్ మద్దతు ప్రకటించారు. శనివారం సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాల పెంచడంతో పాటుగా ఉద్యోగాల్లో పర్మినెంట్ చేయాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్నాటి చంద్రయ్య, నగేష్, రవీందర్, సిఐటియు అధ్యక్షులు లంక కుమారస్వామి, బొత్కూరి రాజు, రాజుమహమ్మద్, గునుకొండ రమేష్, కనికరం మహేశ్వరి, లక్ష్మి, నాగరాజ్, సురేష్, స్వాతి, త్రిష పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగల అరెస్ట్




జమ్మికుంట, జులై 22 (మనం న్యూస్)ః జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాల్లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో చోరీకి పాల్పడ్డ ఇద్దరి దొంగలను స్థానిక బస్టాండ్‌లో పట్టుకున్నట్లు సిఐ రమేష్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల 26వ తేదీన గుగులోతు రాజేందర్, పాశం పవన్, చండాలి సంతోష్ అనే ముగ్గురు వ్యక్తులు కలిసి ఆటోలలో వచ్చి వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో చోరీ చేసినట్లు పేర్కొన్నారు. రాజేందర్, పవన్ లు జమ్మికుంట బస్టాండ్ లో అనుమానాస్పదంగా కనబడటంతో వారిని పట్టుకొని విచారించగా వారి వద్ద నుండి ఒక ముక్కుపుడక, కాలు పట్టితో పాటు ఐదు వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని, తప్పించుకుని తిరుగుతున్న మరో ఇద్దరిని పట్టుకొని దొంగిలించిన సొమ్మును పూర్తిస్థాయిలో రికవరీ చేస్తామని సిఐ రమేష్ పేర్కొన్నారు.

## హరీష్‌రావు దిష్టిబొమ్మ దహనం



కరీంనగర్, జులై 22 (మనం న్యూస్)ః ముస్లీంల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాజీవ్ చౌక్ వద్ద మంత్రి హరీష్ రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రహమత్ హుస్సేన్, కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోసిన్ , నాయకులు సిరాజ్, కలీం ఖాన్, మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ అమీర్, నవాజ్ షా, రోల్ల సతీష్, అక్బర్ , వాజిద్, అజయ్ సాయి తేజ, మల్లికార్జున్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## ఉరితాళ్లతో గ్రామపంచాయితీ కార్మికుల నిరసన



జమ్మికుంట, జులై 22 (మనం న్యూస్)ః సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారంతో 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న కార్మికులు ఉరితాళ్లతో వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు స్పందించకపోవడం దురదృష్టకర మన్నారు. తక్షణమే తమ డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేయని పక్షంలో తమకు ఉరి తాళ్లే శరణ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మిక సంఘాల జెఎసి అధ్యక్షులు పెరుగు అశోక్, కార్యదర్శి రవీందర్‌రావు, ఉపాధ్యక్షులు ఆసాల సారయ్య, కవంపల్లి స్వామి, మహిపాల్ రెడ్డి, సంతోష్, సతీష్, పుల్లూరి సారయ్య, మధు కర్, సంజీవ్, రవి, రాజు, మానస, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

### కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల, జులై 22 (మనం న్యూస్)ః సిఎంఆర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ, రైస్ మిల్లర్లతో సిఎంఆర్ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సిఎంఆర్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో కృషి చేయాలని, మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. గత 10 రోజుల్లో 3 వేల 883 మెట్రిక్ టన్నుల ధాన్యంకు సంబంధించి సి.ఎం.ఆర్. పూర్తి అయిందని, మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీస2కోవాలని తెలిపారు. 2021-22 సంవత్సరానికి గాను వానాకాలంకు సంబంధించి 91 వేల 910 మెట్రిక్ టన్నులు సి.ఎం.ఆర్. చేయవలసి ఉండగా ఇప్పటి వరకు 84 వేల 487 మెట్రిక్ టన్నులు పూర్తయ్యాయని, యాసంగికి సంబంధించి 52 వేల 649 మెట్రిక్ టన్నులు చేయవలసి ఉండగా 36 వేల 375 మెట్రిక్ టన్నులు పూర్తియ్యాయని తెలిపారు. 2022-23 సంవత్సరానికి గాను జిల్లాలోని 54 రైస్ మిల్లులకు కేటాయించిన లక్ష్యాలలో ఇప్పటి వరకు 36.07 శాతంతో 6 వేల 409 మెట్రిక్ టన్నుల ధాన్యంకు సంబంధించి సి.ఎం. ఆర్. పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. సి.ఎం.ఆర్. డెలివరీలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వెంటనే పరిష్కరించేందుకు వీలుగా అధికారులు, రైస్ మిల్లర్లతో ఒక వాట్సాప్ గ్రూప్ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, సి.ఎం.ఆర్. ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిరంతరంగా కొనసాగించాలని తెలిపారు. ఒక రైస్ మిల్లుకు కేటాయించిన లక్ష్యం పూర్తయినట్లయితే పెండింగ్ లో ఉన్న రైస్ మిల్లుల నుండి ధాన్యంను తీసుకొని వారికి కేటాయించడం జరుగుతుందని, ఆ దిశగా రైస్ మిల్లుల అసోసియేషన్ ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, సరైన కారణం లేకుండా లక్ష్యసాధనలో అలసత్వం వహించిన రైస్ మిల్లర్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లు నిర్వహణలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ప్రేమకుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి దాసరి వేణు, రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు నల్మాసు కాంతయ్య, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

### డిసిసి అధ్యక్షులు మక్కాన్ సింగ్



గోదావరిఖని, జులై 22 (మనం న్యూస్):గ్రామ పంచాయతీ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అంతర్గాం మండలం లోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె కు మక్కాన్ సింగ్ సంఘీభావం తెలిపినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేదని,వారి చేసే పనికి సరైన వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని రద్దు చేసి, కార్మికులను రెగ్యులరైజ్ చేసి,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా కల్పించి,నెలనెలా జీతాలు ట్రెజరీ ద్వారా విడిపించే విధానాన్ని తీసుకురావా లన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచా యతీ కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని, అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే తీర్చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయ కులు పెండ్యాల మహేష్,మడ్డి తిరుపతి గౌడ్, ఆవుల గోపాల్, బొడ్డు లింగమూర్తి,సింగం కిరణ్,నేరెళ్ల కనకయ్య,ఎనగందుల శ్రీకాంత్,గజ్జెల నాగరాజు, గౌస్ బాబా, మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

### ఆర్డీవో సోమ రాజేశ్వర్



కోరుట్ల, జులై 22 (మనం న్యూస్)ః వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని కోరుట్ల ఆర్డీవో సోమ రాజేశ్వర్ అన్నారు. శనివారం కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవో రాజేశ్వర్ ను తెలంగాణఅల్ సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ల డివిజన్ల, మండలాల, గ్రామాల ప్రతినిధులు ఆర్డీవో కు పుష్పగుచ్చాలు అందించి సన్మానించి స్వాగతించారు. సీనియర్ సిటీజన్స్ పిలుపు పత్రికలను, వయోధికుల చట్టం పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని వారిని నిరాదరిస్తున్న, వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష విధించే వీలుందన్నారు. సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ మెట్ పల్లి డివిజన్ లో సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కోరుట్ల డివిజన్ లో పబ్బా శివానందం ల ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు వయోధికులకు సేవలు అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన తమ అసోసియేషన్ ప్రభుత్వం గుర్తింపు పొందిందని, ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో సవరణలకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి నర్సింహ రావు అభ్యర్థన మేరకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చొరవతో రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ సీ ఎం. కేసీఆర్ దృష్టికి తీసుకు పోగా సీ.ఎం.కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు మరింత భరోసా కల్పించేందుకు ఆ చట్టం లో పలు కీలక ప్రయోజనకర సవరణలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెలముల ప్రకాష్ రావు, కోరుట్ల సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాక్షుడు ఎం.డి.సైఫోద్దీన్, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, జిల్లా, డివిజన్ల, మండలాల ,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వర్షాకాలంతో జర జాగ్రత్త..

- వర్షంలోకి బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు,రెయిన్ కోట్స్ తప్పనిసరిగా వాడాలి
- వైరల్ ఫీవర్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండండి
- ఇంటి పరిసరాల్లో డ్రైనేజీ వాటర్ నిల్వ ఉండకుండా చూసుకోవాలి
- ఎక్కువగా కాచి,చల్లార్చిన నీటిని తాగాలి
- పిల్లలకు పండ్లు,మంచి పౌష్టికాహారం ఎక్కువగా తినిపించాలి
- సుల్తానాబాద్ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు



సుల్తానాబాద్,జూలై 22 మనం న్యూస్ : గత మూడు రోజులుగా ఎడతెరపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు,వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ సందర్భంగా సుల్తానాబాద్ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు మాట్లాడుతూ భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అవసరమైతే తప్ప బయటికి వెళ్లరాదని,విద్యుత్ స్తంభాలు విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని సూచించారు. మహిళలు ఐరన్ తీగలపై బట్టలను వేయరాదని పేర్కొన్నారు. తమ ఇళ్లలోని పిల్లల పట్ల జాగ్రత్త తీసుకోవాలని,ముఖ్యంగా వృద్దులు బయటికి రాకుండా ఇళ్ల లోనే ఉండాలని అన్నారు. పొంగి ప్రవహిస్తున్న వాగులు,కాలవలను దాటేందుకు రైతులు ఎవరు ప్రయత్నించవద్దని,పొలాల్లోకి వెళ్లే రైతులు విద్యుత్ స్తంభలు,బోర్ మోటార్ల దగ్గరికి రెండు,మూడు రోజుల పాటు వెళ్లకపోవడం మంచిదని తెలిపారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 కి ఫోన్ చేసి అధికారులకు సమాచారం అందించాలని సుల్తానాబాద్ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు సూచించారు.

## ఆర్ కె1 ఏ గనిపై ఏఐటియుసి గేట్ మీటింగ్



రామకృష్ణాపూర్, జులై 22 (మనం న్యూస్): ఆర్ కె 1ఏ గని పై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణపూర్ బ్రాంచి సెక్రటరీ ఎండి.అక్బర్ అలీ మాట్లాడుతూ ఆర్ కె 1 ఏ గనిలో ఇంకా ఐదు సంవత్సరాలకు సరిపడా బొగ్గు నిక్షేపాలు ఉన్న గని మూసివేస్తున్నారన్నారు. గుర్తింపు సంఘం, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. గని మూసివేయడం వల్ల రామకృష్ణాపూర్, మందమర్రి ప్రజలు ఆర్థికంగా నష్టపోతారని గని నడిపించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసనలు చేసిన యాజమాన్యం పట్టిచుకోలేదని అన్నారు. ఆర్ కే 1ఏ ఉద్యోగులను మందమర్రి ఏరియాలో ఉంచాలని మందమరి ఏరియా గనులలో పని చేస్తున్న ఉద్యోగులు వేరే ఏరియాకు బదిలీ దరఖాస్తులు పెట్టుకున్న ఉద్యోగులను బదిలీ చేసి ఆ ఖాళీలో ఆర్కే 1ఏ అనే ఉద్యోగులను పంపించాలని మందమర్రి జీఎం ను కోరగా ఒప్పుకోవడం జరిగిందన్నారు. అలాగే వెంటనే లాభాల వాటా కార్మికుల కు ఇవ్వాలని ఏరియస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ ఇప్ప కాయల లింగయ్య, పిట్ సెక్రటరీ సురమల్ల వినయ్ కుమార్, కమిటీ సభ్యులు రాయముల్లు, గట్టయ్య, రాజు,రమేష్,కృష్ణ,రమేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గట్టేపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మూల సత్యం గౌడ్



సుల్తానాబాద్ ,జూలై 22 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ కమిటినీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధన్నాయక్ దామోదర్ రావు, మండల అధ్యక్షుడు చిలుక సతీష్ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మూల సత్యం గౌడ్, ఉపాధ్యక్షుడుగా జాగిరి సురేష్‌గౌడ్,ప్రధాన కార్యదర్శిగా పురం తిరుపతి,కోశాధికారిగా నల్లవెళ్లి మల్ల య్య, సంయుక్త కార్యదర్శిగా నల్లబెల్లి శంకర్, కార్యవర్గ సభ్యులుగా బండ శంకర్,గున్నాల బాబుగౌడ్,కట్టగొని రవీందర్,వెనెంక శంకర్‌లను ఎన్నుకున్నారు. అలాగే కాంగ్రెస్ యూత్ కమిటీ అధ్యక్షుడుగా దాసరి సంతోష్‌గౌడ్,మైనార్టీ కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ ఖాలిద్‌లతో కార్యవర్గాన్ని ఎనున్నాకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మూల సత్యం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సారథ్యంలో గట్టేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,బిఆర్ఎస్ అవినీతి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడుతానని అన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గట్టేపల్లి మాజీ సర్పంచ్ గుర్రం స్వరూప రాజయ్యగౌడ్ నూతన కమిటీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## నిర్ధేశించిన లక్ష్యాలను రక్షణతో సాధించాలి ఆర్జీ-3 జిఎం



రామగిరి,జూలై 22 మనం న్యూస్ : నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి,ఓబి తొలగింపు లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని అందుకు కావలసిని ప్రణాళికలను,చర్యలను చేపట్టాలని ఆర్జీ-3 జిఎం ఎన్ సుధాకర్‌రావు అన్నారు. శనివారం ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గని నందు ప్రాజె క్ట్ అధికారి కె.రాజేందర్ తో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓసిపి-2 ఉపరితల గని విస్తరణ,ఈ ఆర్థిక సంవ త్సరానికి నిర్ధేశించిన లక్ష్యాలు,భవిష్యత్తులో గని పురోగతి, వర్షాకాలంలో తీసుకోవాలసిన జాగ్రత్త చర్యలు మొదలగు అంశాలపై చర్చించారు. ఆర్థిక సంవత్సరానికి నిర్ధేశించిన బొగ్గు,ఓబి(మట్టి వెలికితీత)ఉత్పత్తి లక్షా ్యలను రక్షణతో సాధించుకోవాలని,వర్షాల కారణంగా ఉత్పత్తి,రవాణాలకు అంతరాయం కలగకుండా చూడాలని,వర్షాకాలం వరద నీరు నిలవకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, భవిష్యత్తు లో బొగ్గు అవసరాలను దృష్టిలో పెట్టుకొని,అందరము కలిసికట్టుగా పనిచేసి నిర్ధేశించిన లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏరియా సర్వే అధికారి జైనుల్లా బద్దీన్,ప్రాజెక్టు ఇంజనీర్ ఎం.నాగరాజు,మేనేజర్ కెవి రామారావు,సీనియర్ ఎస్టేట్స్ అధికారి కె ఐలయ్య, గని సర్వే అధికారి మహేందర్, డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్‌లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ధరల కట్టడిలో ప్రభుత్వం విఫలం



రామకృష్ణాపూర్, జులై 22 (మనం న్యూస్): ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అడ్వకేట్, సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు రాజలింగు మోతె అన్నారు. శనివారం రామకృష్ణాపూర్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ మొన్నటిదాకా పెట్రోల్, వంట గ్యాస్ ధరలు ఆకాశానికి చేరాయని, ఆ తరువాత వంట నూనెలు రికార్డ్ గరిష్టాన్ని అందుకున్నాయన్నారు. ఇప్పుడేమో టమాట చింతపండు ధరలు చుక్కలు చూపిస్తున్నాయని, దీంతో సామాన్యుడి బతుకు బడ్జెట్ తలకిందులైందని అన్నారు. నిత్యవసరాలు ఒక్కొక్కటి పోటా పోటీగా పెరుగుతున్నా కేంద్రం ధరల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే సామాన్యుడు తన బతుకు బండిని లాగడం కష్టమవుతుందన్నారు. ధరల నియంత్రణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చాకిటి రమేష్,ఆవుల రమేష్ పాల్గొన్నారు.

# సఫాయి అన్న సలాం అంటివి - సపాయి పట్ల మొండివైఖరి చేపిస్తివి

కాల్వశ్రీరాంపూర్,జూలై 22 మనం న్యూస్ : సఫాయి అన్న సలాం అంటివి సపాయిల పట్ల మొండివైఖరి చూపిస్తుంది అని ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల గ్రామపంచాయతీ కార్మికులు నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శనివారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వము నుండి ఏలాంటి స్పందన లేకపోవడం ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనమని గ్రామపంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ మొండి వైఖరి వీడి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి జీవో 51 విధానాన్ని రద్దుచేసి పునరుద్ధరించాలని సిబ్బందిని పర్మనెంట్చేయాలని కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కలవేన గట్టయ్య,సహాయ కార్యదరిశ అంబాల లక్ష్మణ్,గడ్డం సదానందం మాట్లాడుతూ ప్రతి ఊరు లో డ్రైనేజీలో కానీ బహిరంగ ప్రదేశాల్లో కానీ నీరు నిల్వ ఉండడం వలన ప్రజలకు జబ్బులు వచ్చే పరిస్థితి ఉందని గ్రామాలలో మనుగడ కుంటుపడే పరిస్థితి ఉందని ప్రభుత్వం ఆలోచించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలని పిఎఫ్,ఈఎస్ఐ కల్పించాలని, ఇన్సూరెన్స్ కల్పించాలని,ఎనిమిది గంటల పనిదినాలను అమలు చేయాలని



,మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేదంటే సమ్మె మరింత ఉధృతం చేస్తామని చెప్తూ నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు అంబాల లక్ష్మణ్,గూడాల మొగిలి,ఎండి గౌసిద్దీన్ మహిళా కార్మికులు రాజేశ్వరి,లత ,లక్ష్మీనర్సు, ఓదెమ్మలో పాల్గొన్నారు.

# ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం రాజ్యాంగ విరుద్ధం

**- అల్లర్లకు ఆజ్యం పోసేలా కేంద్ర మంత్రి వ్యాఖ్యలు**

**- మణిపూర్ మరణహోమంపై ప్రధాని మౌనం ఎందుకు..?**

**- బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్**

ఎలిగేడు,జూలై 22 మనం న్యూస్ ః తాము అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సామాజికంగా వెనుకబడ్డ ముస్లింలకు విద్యా,ఉద్యోగాల్లో కల్పించిన 4 శాతం రిజర్వేషన్లను తొలగిస్తామంటే ఎలా..? అంటూ ప్రశ్నించారు. మత పరంగా ముస్లింలను శత్రువులుగా చూపి,మతవిద్వేషాలకు రెచ్చగొట్టె ప్రకటనలు చేయడం సరికాదన్నారు. దేశంలోని బిజెపి నేతలు అందరూ రాజేంద్ర సచర్ కమిటీ నివేదిక చదవాలన్నారు. ఎటువంటి కమిటీ నివేదికలు లేకుండానే అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యూస్ కోటా ద్వారా 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు ముస్లింలకు ఇస్తే తప్పేందని అన్నారు. మణిపూర్ లో కుకి తెగపై జరుగుతున్న మరణకాండను తీవ్రంగా ఖండించారు. కుకి గిరిజన మహిళలపై దాడులు,అత్యాచారాలు,హత్యలు జరుగుతున్నా ప్రధానమంత్రి మౌనంగా ఉండడం శోచనీయమన్నారు.బేటీ బచావో – బేటి పడావో,భారత్ మాతాకీ జై అనే నినాదాలతో ప్రగల్బాలు పలికే ప్రధానమంత్రి నరేంద్రమోడీ మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించినా స్పందించకపోవడం దారుణమన్నారు. ఒకవైపు బిజెపి పాలిత రాష్ట్రాల్లో గిరిజనులపై దాడులు చేస్తూనే మరోవైపు తెలంగాణలో బిజెపి అధికారంలో వస్తే,గిరిజనులు రిజర్వేషన్లు పెంచుతామని కిషన్‌రెడ్డి ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపల్లిలో పోటీ చేస్తే,బిఎస్సీ చేతిలో ఓటమి ఖాయమన్నారు.ప్రధాన మంత్రి కావడానికి 25 వేల కోట్లు ఖర్చుచేస్తానని ఢిల్లీలో ప్రెస్ మీట్‌లు పెట్టి ప్రకటనలు చేసే కేసీఆర్‌కు 17 రోజులుగా రాష్ట్ర వాప్తంగా పారిశుద్ధ్య కార్మికుల సమ్మె చేస్తున్నా చర్చలు జరపడానికి సమయం లేదన్నారు. పారిశుద్ధ్య కార్మికులను 2013 లో పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ అధికారంలోకి వచ్చి 10 ఏళ్లయినా హామీలను నెర వెర్చలే దన్నారు.మున్సిపల్ శాఖ మంత్రి కే టీఆర్ ఏనాడై నా చీపురు పట్టుకొని రోడ్లను ఊడ్చారా అని ప్రశ్నించారు. 23 ఏళ్లక్రితం ఏర్పడ్డ ఎలిగేడు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్,జూనియర్ కళాశాల,మోడల్ స్కూల్,కేజీబీవీ,సంక్షేమ హాస్టళ్లు మంజూరు చేయకపోవడం పాలకుల వైఫల్యం అన్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ ప్రాంత ప్రజల ఓట్లు వేసుకున్నారు తప్ప,అభివృద్ధి పట్టించుకోలేదని విమర్శించారు. ధూళికట్ట స్థూపం అధిపత్య పాలకుల పాలనలో నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రపంచ ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రంగా విలసిల్లాల్సిన బౌద్ధ స్థూపానికి ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. బిఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధూళికట్టను అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇళ్ల స్థలాల క్రమబద్దీకరణకు ఉద్దేశించిన జీవో నెంబర్ 58,59 అమలు కావడం లేదన్నారు. అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడం లో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. అబ్ కీ బార్,కిసాన్ సర్కార్ అంటే ఇదేనా అని కేసీఆర్ ను ప్రశ్నించారు. ఎలిగేడు మండలం బర్హామియాపేట్, సుల్తాన్‌పూర్, లాలపల్లి,ఎలిగేడు,ధూళికట్టలో పార్టీ జెండా ఆవిష్కరించారు.యాత్రలో బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య,బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష ,జిల్లా అధ్యక్షులు గొట్టె రాజు,ఉపాధ్యాక్షులు తోట వెంకటేష్ పటేల్ జోనల్, నియోజకవర్గం అధ్యక్షులు బొంకురి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సతూరి అనిల్,కోశాధికారి ఎండి రియాజ్,మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత,జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్నగౌడ్ జిల్లా ఇంచార్జ్ బాల కళ్యాణ్ పంజా,మొలుమూరి చంద్రశేఖర్, పాల్గొన్నారు.







## కరీంనగర్‌లో బిజీబిజీగా గడిపిన బండి సంజయ్

**ఎంపీ కార్యాలయానికి భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు**



కరీంనగర్, జులై 22 (మనం న్యూస్)ః బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కార్యాలయంలో బిజీబిజీగా గడిపారు. పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు, కార్యకర్తలు, నాయకులతోపాటు దూర ప్రాంతాల నుండి సైతం పలువురు అభిమానులు సంజయ్ ను కలిసేందుకు ఎంపి కార్యాలయానికి వచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక సమస్యలపై వినతి పత్రాలు అందించగా వాటిని స్వీకరిస్తూ వాటి పరిష్కారంపై దృష్టి సారించారు. సంబంధిత అధికారులకు ఫోన్లు చేస్తూ ఆయా సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన అభిమానులు, కార్యకర్తలతో పార్టీ పరిస్థితి గురించి వాకబు చేస్తూ స్థానికంగా పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.




## ఇంటింటికి మొక్కతు పంపిణీ ప్రారంభించిన సర్పంచ్ పల్లె ప్రతిమ

రామగిరి,జూలై 22 మనం న్యూస్ ః రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమంను శనివారం స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ప్రారంభించారు. హరితహ రంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో మొక్కల పంపిణీ జరుగు తుందని ఆమె తెలిపారు. మల్లె,మందార,మునుగ, గులాబీ, జామ,క్రోటన్ బొప్పాయి,నిమ్మ,అడవి తంగెడ,ఉసిరి, మారేడు మొక్కలను పంపిణీ చేస్తున్నామని సర్పంచ్ ప్రతిమ తెలిపారు. గ్రామంలో 890 గృహాలు ఉండగా,ప్రతి గృహానికి ఐదు రకాల మొక్కలను ఇంటింటికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్,బొంగురాల రవి,సెక్రటరీ పెండ్లి రమ్య,ఫీల్డ్ అస్సిటెంట్ సందేవేన జ్యోతి కుమార్,స్థానిక నాయకులు కనేవేన ముత్యాలు,ముక్కెర కుమార్,ఓర్రే సురేష్ ,కెక్కర్ల చిన్న సమ్మయ్య,గాదె మొండయ్య, బూత్కూరి శ్రీనివాస్ ,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం



సుల్తానాబాద్,జూలై 22 మనం న్యూస్ ః పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి బూత్ లెవెల్ ఆఫీసర్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా శనివారం సుల్తానాబాద్ మండల పరిధిలోని 60 మంది బిఎల్‌ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మధుమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్వోల పాత్ర ఎన్నికల ప్రక్రియ మొత్తానికి బిఎల్‌ఓ బూత్ లెవెల్ ఆఫీసర్ మూలాధారమని బిఎల్వోలు తమ విధిని పూర్తిస్థాయిలో నిర్వహించినట్లయితే ఎన్నికల సజావుగా నిర్వహించడానికి వీలవుతుందని ప్రస్తుతం రెండవ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ప్రారంభమైందని ఇందులో భాగంగా 1 అక్టోబర్ 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కుకు అర్హులని అదేవిధంగా ఓటర్ల జాబితాలో పేరులేని వారు కూడా ప్రస్తుతం నమోదు చేసుకోవచ్చని ఇట్టి విషయాల పటంల ప్రజలను అప్రమత్తం చేయాలని బిఎల్‌ఓ లకు సూచించారు. ప్రస్తుతం మీకు ఇచ్చే శిక్షణ కార్యక్రమంలో మారినటువంటి నిబంధనల గురించి ఓటర్ల జాబితా సవరణలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి పూరిస్థాయిలో మీకు శిక్షణ అందిస్తున్నారని ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని పూర్తిస్థాయిలో ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని పూర్తిచేయాలని సూచించారు.అలాగే డిస్టిక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్ సురేందర్ పాల్గొని బిఎల్‌ఓ లకు పలు సూచనలు అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పిపిటి ఎల్‌పి ద్వారా అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ శ్రీరామ్‌రెడ్డి, శ్రీనివాస్,రాజేందర్,శశికాంత్‌రెడ్డి,రాజయ్య, సుదర్శన్, మండల తహసీల్దార్ యాకన్న,తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు



పెద్దపల్లి జిల్లా,జూలై 22 మనం న్యూస్ ః పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ పంచాయతీ కార్మికుల సమ్మెకు తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ సంపూర్ణ మద్దతు చ ట్టం పెద్దపల్లి ప్రతినిధి పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిబ్బంది చేపట్టి సమ్మె శనివారం నాటికి 17 వ రోజుకు చేరింది. శనివారం తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం మల్లేష్,సమ్మెలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. వీరి సమ్మె పట్ల ప్రభుత్వం పట్టించు కోకపోవడం సరైనది కాదని అన్నారు. వెంటనే వీరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యాక్షుడు బెజ్జాల ప్రభాకర్,నాయకులు బందెల శ్రీనివాస్,సిఐటియు మండల అధ్యక్షుడు కలవేన గట్టయ్య,కార్యదర్శి దొడ్ల రాజబాబు,గుడాల మొగిలి రాజేందర్, లక్ష్మణఎండి గౌసుద్దీన్, అంబటి రామస్వామి,మహేష్, కుమార్, రాజేశ్వరి, ఓదమ్మ, సుశీల, తదితరులు పాల్గొన్నారు.